# డాష్ డాష్

వేలూరి సహజానందం

"వెధవ ఆఫీసు"
...............

"ఛీ... దరిద్రపు ఆఫీసు!"

ఇంట్లో అడుగుపెట్టుతూనే భర్తచేస్తున్న ధూంధాంవిని లలిత వంటింట్లోది వంటింట్లోనే ఉండిపోయింది.

"ఈ కుర్చీ... ఏమిటిక్కడ?"

ఒక్కతన్ను తన్నాడు. అథం కుథం ఎరగని కుర్చీ కిర్రుమని మూల్గుకుంటూ మూలకు చేరింది.

అర్థంకాని లలిత హడావిడిగా కూరలో పోపు పెట్టింది.

కాసేపయాక, గదిగుమ్మంలో నుంచుని, "ఏమిటండీ... చికాకుపడుతున్నారు... ఆఫీసంటున్నా రేమిటి?" అని మెల్లగా అడిగింది.

అతను మళ్లీ ఆరంభించాడు.

"వెధవ... మానేజరు."

"ఏం చేశాడండీ?"

"కిరాతకుడు అక్కౌంటెంటు!"

"అయ్యో... ఎమిటి విషయం?"

"నక్షత్రకుడు టైపిస్టు"

"అబ్బ... అసలు విషయం చెప్పండి.. కూర మాడుతున్నట్టుకూడా ఉంది."

"ఇప్పుడు కాదులే... చెప్తాగా... వాడిపని..."

"వాడిపని సరే... విషయం ఏమిటో చెప్పడి" అంటూ మాడువాసన హెచ్చుతుండగా ఆమె వంటింట్లోకి వెళ్లిపోయింది.

భోజనాల దగ్గర మళ్లీ ప్రస్తావన వచ్చింది. కాని భోజన ప్రియత్వంలో తన్మయుడై, అతను చాలానిదానంగా, సరసంగా జవాబిచ్చాడు. "ఏవో... ఆఫీసుగొడవలు లేవే! నీకేం తెలుస్తయ్? వాడున్నాడే... వాడు నీలకంఠుడు, అక్కౌంటెంటు... వాడికి నన్ను చూస్తేగిట్టదు. ఎప్పుడూ ఆమేనేజరుకు నామీద పితూరీలు చెప్పటమే వాడిపని... ఈ గోలకేమిటిగాని... కూర మా బాగా చేశావు."

"ఎందుకా ఆక్షేపణ...కొన్ని ముక్కలు

"ఊఁ" అన్నాడతను.

దొడ్లోంచివచ్చి, మళ్లీ చూచేసరికి, ఇంకా పేపరు రెండో పేజీలోనే నిమ



చూడనే చూడా."

"అబ్బే... నిజంగా..."

మర్నాడు మామూలుగానే పెందలకడే లేచి, వంటప్రయత్నం ఆరంభించింది. కాఫీ తాగి, భర్త వాలుకుర్చీలో కూర్చొని. తాపీగా సిగరెట్టు తర్వాత సిగరెట్టు కాల్చి పారేస్తున్నాడు గాని ఎక్కడా ఆఫీసుకు బయలుదేరే సూచన ఏమీ లేదు.

"వంటైంది... ఇంకా నీళ్ళు లేవరేం?" అంది లలిత.

గ్నమై ఉన్నాడు గోపాలం.

"ఏం ఇవ్వాళ ఆఫీసుకు వెళ్లరా?" అని అడిగింది.

"వెళ్లనే వెళ్లను... ఏం?" అన్నాడు.

"ఏమిటీ వింతడవాదం... లేవండి"

"నే వెళ్లనంటె..."

"ఏం... శెలవు పెట్టారా?"

"ఆ... ఏకశెలవు... ఓసి పిచ్చిదానా.. ఆఫీసుకు నాకు రాం రాం అయిందే" అన్నాడు, ఆమె కళ్లలోకి చూస్తూ.

"ఆ!" అని ఆమె నోటమాటరాలేక, గుటకపృగించి చూస్తోంది. విదోభయం మనస్సులో మెదులుతూనే ఉందిగాని, భర్త ఈ చావుకబురు చల్లగా చెప్పేప్పటికి, ఆమె ప్రాణాలు ప్రాణాల్లో లేవు. ముఖం తెల్లబోయింది.



మెల్లగా అతను కుర్చీలోంచి లేచాడు.

ఆమెకేమీ అర్థంకావటంలేదీ మనిషిధోరణి.

మధ్యాహ్నం మస్తుగా నిద్రపోయి లేచాడు. లలితకు మటుకు క్షణంకునుకు పట్టలేదు.

పక్కభాగంలో ఆవిడ, "ఏమండీ... మీవారు ఆఫీసుకు వెళ్లలేదేం?" అంటె ఏం చెప్పతుంది తాను? ఈయన ఎందుకు మానేసినట్టు! ఒక్క విషయమూ సూటిగా చెప్పటం అంటూ ఉంటేనా? మనసిచ్చి మాట్లాడటమనేది ఏమిటో ఈ జన్మకు ఎరుగదుగదా! ఉద్యోగం పోయినవాడు మరునాడే ఎలాగుర్రు కొట్టుతున్నాడో! డిపాజిట్టు అని కట్టిన ఆ అయిదు వందల రూపాయల సంగతేమిటి? అందులో మూడు వందలు తనతండ్రి కట్టినదే.

"ఏమండీ... డిపాజిట్టుమరి?"

"ఉద్యోగమే పోతే... వెధవ డిపాజిట్టు..." అన్నాడు.

ఆమె కేమీ బోధపడటల్లేదు.

"ఉద్యోగం సరే... ఆ అయిదువందలన్నా తెచ్చుకోండి వెళ్లి... దబ్బున కాఫీ చేస్తా."

"చెయ్యి మరిదబ్బున... కొసినీ.. పకోడీలు... కూడా." అని గోపాలం ఆప్యాయ్యంగా అన్నాడు.

వంటింట్లోకి వెళ్లింది లలిత. ఉద్యోగం పోయిందనే విచారం లేకుండా, ఈ జిహ్వచాపల్యం ఏమిటి?

ఫలహారం ముగిసింది. పిచ్చపాటీ కబుర్లు ఆరంభించాడు. ఆఫీసుకు వెళ్లేధోరణే లేదు.

"లేవరేం?" అంది.

"దేనికి?"

"వెళ్లి... ఆ అయిదువందలన్నా తెచ్చుకోండి!" అంది.

"ఊఁ... అయిదు వందలు..."

"సరే... వేలు పోసుకు కూర్చున్నామేమిటి మనం... ఉన్నదన్నా జాగ్రత్త చేసుకోవాలా?" అంది లలిత, కర్తవ్యం బోధిస్తూ.

"ఉంటేనూ జాగ్రత్తచేసుకోటం" అన్నాడు గోపాలం.

"ఏమిటండీ... అంతా చిత్రంగా మాట్లాడుతారు. మరి ఆడిపాజిట్టు."

"అదేగామరి... నిన్నటినుంచి నేఘోష పెట్టేది... ఆనీలకంఠుడు అయిదు వందలూ కంపెనీకి జమ కట్టాడు."

"కంపెనీకి జమకట్టట మేమిటండీ... నాకేమీ అర్థంకావటల్లేదు" అంది లలిత, వ్యాకులంతో.

"ఆ... లేకపోతే ఆడవాళ్లకివన్నీ తెలుస్తయేమిటి? నీకెందుకుగాని ఈ గొడవంతా, దబ్బున వంటచెయ్యి....సినిమాకు పోదాం" అన్నాడు గోపాలం ఉషారుగా.

"సినిమాలాగానే ఉంది. శనిపట్టుకుంటె ...అయితే ఆ అయిదు వందలూ వస్తయంటారా? రావంటారా? చెప్పండి!"

"చెప్పతాగాని, ఒక పని చేస్తావా?"

"ఏమిటి?"

"తూర్పుకు ... తిరిగి..."

* * * *

ఉద్యోగం పోవటం చాలా నామర్దా అయినపని అని ఆమెకు తెలుసు. నిరుద్యోగి యొక్క భార్యను ఎంత గౌరవంగా చూస్తారో ఆమెకు తెలుసు. అందుకనే పక్కభాగంఆవిడ పంపుదగ్గర నిలబెట్టి, భర్త ఇంట్లో ఉండటంగురించి అడగ్గా, "నెల్లాళ్లు శెలవు పెట్టారు" అనిచెప్పేసింది, తడుముకోకుండా.

తన సమయస్ఫూర్తికి తానేసంతసించింది.

"అయితే మరి మీ ఊరు వెళ్తారా?" అని అడిగింది శారదాంబ.

అడిగేవాడికి చెప్పేవాడు లోకువ అని ఇందుకే అంటారుగావును. తను ఊరికే వెళ్తుందో, లేక ఉరేపెట్టుకుంటుందో... ఈ గొడవంతా ఈ శారదాంబ కెందుకు?

"లేదండీ!" అని జవాబిచ్చింది.

"అత్తారివూరు వెళ్తారా?" అంది శారదాంబ.

ఒకప్పటికి విడిచిపెట్టేటట్టు లేదే? ఏమిటీ కోర్టు - పరీక్ష?

"ఎక్కడికీ వెళ్లమండి... ఇక్కడే ఉంటాం" అంది లలిత.

ఈసారి లలితస్వరం కొంచెం కటువుగా ఉంది. ఇది గ్రహించి పారుగామె మా ోరు తెరవలేదు.

ఇటూ చూసి బతుకుజీవుడా అని లలి బగబా తన భాగంలోకి వచ్చేసింది. ఏదో కొండెక్కిదిగినట్టుగా ఉంది పొరుగామెప్రశ్నలకు జవాబిచ్చేప్పటికి. సంధ్య చీకటి కమ్ముతోంది. లైటు వేసింది.

తలుపుకొట్టా రెవరో?

తమ్ముడు శంకరం వచ్చాడు.

ఉభయకుశలోపరి అయ్యాక, "ఏమిటే... అలా ఉన్నావు?" అని అడిగాడు.

"ఏం లేదురా!" అంది.

"బావగారింకా ఆఫీసునుంచి రాలేదా?" అని అడిగాడు.

"నెల్లాళ్లు శెలవు పెట్టారు. స్నేహితులతో పార్కుకు వెళ్లిరావటంతో ఆలస్యంగా వస్తున్నారు" అంది.

(42-వ పేజీ చూడండి)

# ఉజ్జీలు

(17-వ పేజీ తరువాయి)

"సెలవు పెట్టాడా?"

"అవున్రా"

"హాయిగా వేసవిలో పెట్టక, శీతాకాలంలో పెట్టాడేమే... సరే... ఏదో కోర్టుపనిమీద వచ్చాను. అయితే అందరం కలిసే వెళ్దాం" అన్నాడు శంకరం.

"నెల్లాళ్ళక్రితమేగా ఇంటినుంచి వచ్చింది" అంది లలిత.

"సెలవుపెట్టి ఇక్కడ ఉండటమేమిటే! ఈ రేషనుతిళ్ళా మీరూను. నెల్లాళ్ళు ఇంటిపట్టున హాయిగా పాతబియ్యమూ పాలు, పెరుగు పోసుకోవచ్చు... బావగారితో కూడా చెప్తాను... పోదాం" అని, స్టేషనుకు కనబడి వస్తానని చెప్పి, శంకరం వెళ్ళిపోయాడు.

"మా తమ్ముడు వచ్చాడండీ!"

"ఎక్కడ?"

"స్టేషనుదగ్గరకు వెళ్ళాడు.... ఏదో కోర్టు పనిట... మీరు సెలవుపెట్టారని చెప్పాను."

"సెలవా?" అన్నాడు గోపాలం.

"అవును..." అంది లలిత, తన ప్రజ్ఞకు మురిసిపోతూ.

"అవునేమిటే నీ మొహం! రేపటినుంచి ఆఫీసుకు పోవాలి" అన్నాడు గర్వం చాటున చిఱునవ్వు ఆపుకుంటూ.

"చెప్పరేమండీ మరి.... ఏమిటే రేపటి నుంచ రమ్మన్నారా?" అని అడిగింది, తొందరగా, లలిత.

"ఆ! రేపటినుంచే... నే చెప్పలేదూ.. తొందరపడి పది కొబ్బరికాయలూ దేవుడికి తాకట్టు పెట్టవద్దే అని"

"ఛా... అలా అనకూడదు... జీతం. ."

"ఇదివరకటి ' ఆఫీసులోకన్న పది రూపాయలెక్కువ" అన్నాడు, కోటు విప్పుతూ.

ఆమె సంతోషాని కంతు లేకపోయింది.

దగ్గర ఉండి భర్తకు వేడినీళ్ళు కాగబెట్టింది. భర్త నీళ్ళు పోసుకుంటున్నంతసేపూ, అతనితో ఏవో కబుర్లు చెప్తూనే ఉంది.

శంకరం విషయం విని సంతసించాడు. కాని బావగారి ఈ ఉద్యోగం మార్పుల గురించి కేవలం సంతోషమే కాక, కొంచెం శ్రద్ధకూడా చూపించవలసినఅవసరం కనిపించింది అతనికి.

"అయితే మరి.... అక్కా... ఆ మూడు వందలూ"

ఇలాంటి ఒడుదుడుకులను ముందుగానే పసిపట్టి, భర్త చెప్పిన పాఠాన్ని గుర్తుకు తెచ్చుకుంది.

"ఇంకా కొంతకాలం పట్టుతుందిట్రా.. ఆడిపాజిట్టు రావటానికి... అయినా మళ్ళీ ఈ ఉద్యోగానికి కట్టాలిట" అని అంది.

కోర్టుకు వెళ్తూ, "అక్కా... ఆమూడు వరసల గొలుసు తీసి బైటఉంచు...ఇంటి దగ్గర చాలా ఇబ్బందిగా ఉంది. నాన్నగారు తెమ్మన్నారు... మళ్ళీ పంటల్లో ఇచ్చేస్తాంలే" అని. "ఇదిగో అందాకా... ఈ రోల్డుగోల్డు గొలుసుంచుకో." అని జేబులోంచి, పొట్లం తీసి ఇచ్చాడు.

ఊరికి వెళ్ళిపోయే ముందు, అక్కను మళ్ళీ హెచ్చరించాడు తమ్ముడు. "బావగారికి తెలియనివ్వకుసుమా... మన ప్రాణం తీస్తాడు."

తను కెప్పుడూ ఆదుకుంటున్న పుట్టింటి వారికి అవసరం వచ్చినప్పుడు తానుమటుకు కాదని ఎలా అంటుంది?

* * *

"ఏమండీ పర్సులో ఏభయ్యే ఉన్నాయేమండీ!" అనిఅడిగింది, భర్త రాగానే పర్సు తీసి నోట్లు లెక్కబెట్టి.

"ఆ!" అన్నాడు.

"ఆ... అంటారేమిటి?... ఇదివరకటి ఉద్యోగంకన్న పదెక్కువకూడా అన్నారుగా, మరి వందా ఏవి?" అంది లలిత.

"సరే... ఇవ్వాళంటె చిలకా గోరింకల్లా ఉన్నాం. రేపు మీ తాతో, మామమ్మో పుట్టుకొస్తే ...కొంచెం ఏమైనా వెనక వేసుకోవాలంటావా?"

"అయితే" అని అంది లలిత, కొంచెం సిగ్గుగా

"అయితే... ఏముంది....మరి బ్యాంకులో వేశాము... మిగతాది."

భర్తదూరదృష్టికి లలిత తృప్తిచెందింది. నెలకు ఏభయ్ నిల్వచేస్తే, ఏడాదికి ఆరు వందలు... ఓహ్! ఇంకేమి కావాలి?

భార్యముఖంలో ప్రసన్నత, తృప్తి గమ


ఆంధ్రపత్రిక

ఉగాది సంచిక

మనోజ్ఞమైన ముఖచిత్రము
ఖరసంవత్సర పంచాంగము
విషయ సమగ్రమైన ప్రస్తావన
విజ్ఞానప్రదమైన వ్యాసములు
ఆధునిక కవుల పద్యరచనలు
రసవంతమైన కథలు
త్రివర్ణ చిత్రములు
ఏకవర్ణ చిత్రములు
ఛాయాపటములు

కలిగి, సంచిక సర్వాంగసుందరముగ వెలువడుచున్నది.
డెమ్మి క్వార్టో సైజున కనీసము 250 పుటలు కలిగియుండును.

వెలరు. 2 లు మాత్రమే.

మీ సమీపమున గల 'ఆంధ్రపత్రిక' ఏజంటువద్ద గాని మాకు వ్రాసి గాని వెంటనే మీ ప్రతిని రిజర్వు చేసికొనండి.

పోస్టుద్వారా పంపుటకు ప్యాకింగు, పోస్టేజీలకు అ. 9 లు అదనము.

మానేజరు,
ఆంధ్రపత్రిక.

నించాడు. అంతతో ఊరుకోలేదు గోపాలం.

"ఎర్రే... ఈ చీరె లేమీ బాగా లేవు నీకు... వచ్చేనెల మంచివి కొంటాను."

"ఆ! నా చీరెల కేంగాని, మీరింకా రెండుకోట్లు కుట్టించుకుందురూ!"

ఆఫీసులో తన పనిచూసి మేనేజరు ఎలా మెచ్చుకుంటున్నదీ, తోటివాళ్ళంతా తన్నెలా గౌరవిస్తోందీ అన్నీ వర్ణించి చెప్పాడు.

"అయితే ఈ ఆఫీసులోనూ అకౌంటెంటు ఉన్నాడా?" అని అడిగింది.

"ఆ! కాని నీలకంఠుడు కాదులే. మంచివాడు. దయానిధి అని పేరుపెట్టాను." అన్నాడు.

* * * *

"ఏమండీ... లలితగారూ.... మంచి చీరెలు వచ్చాయ్" అని పిలిచింది శారదాంబ, హారుగామె.

అప్పుడే నడుంవాల్చిన లలిత గభుక్కున లేచి, గబగబా వెళ్లింది. మూటవిప్పి రకరకాల చీరెలు చూపిస్తున్నాడు, బేరగాడు.

"చాలా... చౌకండీ... ఎనిమిది రూపాయలు... తొమ్మిదిన్నర..."

శారదాంబ ఎనిమిది రూపాయల చీరెను ఆరురూపాయల కివ్వమంటోంది.

లలిత కిదేం నచ్చలేదు.

"కొంచెం మంచివి ఉంటే చూపించవోయ్." అంది.

"ఆ! అలాగే తల్లీ.. ఊ ఇదిగో....ఇది పన్నెండున్నర... అదా అది పదిహేను. ఊ... ఇది... ఇరవయ్."

లలిత చీరెలు చూసి శారదాంబ విస్తుపోయింది. ఎంత ఇదైనా, అంతంతధరలు పెట్టా... హారుగామె ఆశ్చర్యం చూసి లలిత మరింతతృప్తి చెందింది.

"ఈ పది రూపాయల చీరె చూడండి.. లలితగారూ! బాగానే ఉంది" అంది హారుగామె.

"ఆ! ఏం బాగు...కొంటే, నాలు గెక్కువైనా మంచివే కొనాలి." అని, "బేరం చెప్పవయ్యా... ఆ ఇరవయ్యది పదిహేను కివ్వు" అంది లలిత.

"అలా శెలవిస్తే ఎలా తల్లీ? మీకు కాబట్టి ఇరవయ్ చెప్పా." అన్నాడు బేరగాడు.

"ఆవిడ పదిహేను కాదు, నీ ఇరవయ్యీ కాదు. పదహారున్నరకూ ఇచ్చెయ్యి..." అంది శారదాంబ.

"తీసుకోటాని కేం రెండు తీసుకుంటాగాని, పదహారున్నరకూడా ఎక్కువే" అంది లలిత.

ఒకటికూడా కాదు. రెండుట-లలితకింత లక్ష్మీప్రసన్నం ఎప్పుడైందా అనే కుతూహలంతో శారదాంబకు ఊపిరాడలేదు.

"అలా అనకమ్మా... ఆ అర్ధ వేసుకొని, పదిహేడుకు తీసుకోండి." అని మడత పెట్టిరెండు చీరెలూ లలితముందు పెట్టాడు.

లోపలకు వెళ్లారు లలిత, శారదాంబ. లలిత మెల్లగా అంది. "ఇవ్వాళ మావారు బ్యాంకునుంచి డబ్బు తెస్తారు. ప్రస్తుతం మీదగ్గర పైకం..."

"అయ్యో... అంత మాత్రంకూడానా.. అలా అయితే ఎనిమిది రూపాయల చీర రెండుకూ బేరంచెయ్యటం?... నే ఎరిగిన కొట్టువాడేలెండి... రేపు రమ్మంటాను." అంది శారదాంబ.

ఈ ఏర్పాటుకు సంతోషించి, రెండు చీరెలూ తీసుకొని, లలిత "మంచి జాకెట్టు గుడ్డలు ఉంటే రేపు తీసుకురా వచ్చేప్పుడు" అని బేరగాడిని పురమాయించింది.

* * * *

ఇంట్లో అడుగుపెట్టుతూనే, "ఏమిటీకుర్చీ ఇక్కడ" అని నోరూ వాయీ లేనికుర్చీని ఒకతాపుతన్నాడు గోపాలం. లోపలనుంచి గబగబా ఎంతో ఉత్సాహంతో, ముఖం కలకలాడుతూ లలిత వచ్చి గుమ్మంలో నుంచుంది. ఎలెక్ట్రిక్ దీపం వెలుతురులో జరీఅంచు గల్లచీరె మెరుస్తోంది. ఆమె అతని ముఖంకేసి చూసింది—సంతోషంగా.

అతని ముఖంలో కోపం ఎరుపెక్కింది. గభుక్కున జేబులోంచి ఏదో తీసి మూలకు విసిరాడు. లలిత విస్తుపోయింది.

అతను ఇక ఆరంభించాడు.

"ఇంత మోసగాణ్ణను కోలేదు... మీవాళ్లు... ఇవ్వాళ నా పరువంతా బుగ్గిపాలయింది...ఇంకా నాడేం...రేపీపాటికి జైలులో కూడా ఉండేవాడిని. ఇక అదొక్కటే తక్కువైంది..." అన్నాడు.

ఆమె ఆపాదమస్తకం వణుకుతూ, "మీ రెందుకు తీసుకొని వెళ్లారు గొలుసు? ఎందుకు తీశారు?" అని కంపితస్వరంతో అడిగింది.

"ఎప్పుడు తీ సేయేం? బ్యాంకువాళ్లకు ఇద్దామనగదా, చాల్లేవయ్యా...పెద్దమనిషివి... పో...పో .. అని గొలుసు నామీద పారేశారు." అన్నాడు హుంకరిస్తూ.

"బ్యాంకులో మన డబ్బుండగా...గొలుసెందుకూ?"

"ఆ... ఉంది... నీ తాతది, నా తాతదీని... బంగారపు గొలుసని ఇవ్వటమెందుకు? ఇంక మళ్లీ మీనాన్న ఈ గడప తొక్కుతాడా?"

అంతవరకూ అదృష్టమే అనుకుంది లలిత. తన్ను వీధిలోకి గెంటకపోతే అదే చాలు.

భోజనాలమధ్యలో, "ఏం... మా పసందైన చీరె కట్టావే...మీ తమ్ముడు...వెళ్తూ డబ్బేమన్నా...." అన్నాడతను. నిజానికిప్పుడతడు భార్యను చూసి ముగ్ధుడయాడు.

ఆమె ఏమీ మాట్లాడలేదు.

"పోన్లే పాపం గొలుసేదిస్తే యేం...మంచి చీరైనా పెట్టాడు..." అన్నాడు.

"ఎవళ్లూ పెట్టలేదు. నేనే రెండు చీరెలు కొన్నాను. ఇదిన్నీ... గదిలో ఒకటి ఉంది...."

"డబ్బు!" అన్నాడతను ఆశ్చర్యంతో, "మీ రివ్వాళ బ్యాంకునుంచి డబ్బు తెస్తామన్నారుగా..."

అతని ముఖాన నెత్తురుచుక్క లేదు. అన్నంకూడా మింగుడుపడట్లేదు...

"రెండూ చెరి పదిహేడు" అంది ముక్తసరిగా లలిత.

అతనికి వళ్లు ఒక్కమాటు చల్లబడ్డట్టయింది.

ఆమె నేత్రాంచలాలు చెమ్మగిలటం చూసి, అతనికి ఏడవాలో నవ్వాలో తెలియక, "బాగా ఉంది" అన్నాడు.

★

ఉత్తమ శైవమత గ్రంథము

**పండితారాధ్యచరిత్ర**

పాల్కురికి సోమనాథకవి రచించిన ఉత్తమ ద్విపద కావ్యము.

డా. చిలుకూరి నారాయణరావు గారిచే పరిష్కరింప బడినది. దీక్షా, పురాతన, వాద, మహిమ, పర్వతములను అయిదు ప్రకరణములును ఒకే సంపుటమున గలవు. ఇంత నిర్దుష్టముగ ఈ గ్రంథము నిదివర కెవ్వరును ప్రచురించి యుండలేదు. నారాయణరావుగారు రచించిన అమూల్యమైన పీఠికకూడ కలదు.

**వెల రు 5-0-0 లు**

ప్యాకింగు పోస్టేజి 1—4—0.

**ఆంధ్రగ్రంథమాల,**

పోస్టుబాక్సు, 212, మదరాసు 1.